జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 5 జూన్ 2026 పేజీలు: 6

ఖమ్మం నగరాన్ని వరదల నుంచి కాపాడేందుకు

# ప్రత్యేక చర్యలు

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం జూన్ 5(ప్రజాజ్యోతి):**
రెండేళ్ల క్రితం మున్నేరు వరదలకు తీవ్ర నష్టం చవిచూశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో రూ. 690 కోట్లతో ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. 240 మీటర్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చామని అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. జూలై లేదా ఆగస్టులో మున్నేరుకు వరద వస్తే

సింగరేణి మండలంలో 15 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి

# శంకుస్థాపన

## అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

## వైరా ఎమ్మెల్యే, గిడ్డంగుల సంస్థ చైర్మన్.



## వర్షాకాలంలో కరెంటు సమస్యలు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే రాగమయి
అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**సత్తుపల్లి జూన్04(ప్రజా జ్యోతి)**
రానున్న వర్షాకాలంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా

భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని

# కాపాడుకుందాం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్...
గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి...
వరదల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి...
ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి...
ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలి...
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. లక్ష్యం..
ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:
భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలోనీ రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ...గ్రామ, వార్డు సభలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్య వేదికలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిపై గ్రామస్తులతో చర్చించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామాలలో చెత్తను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీటి కోసం డబ్బులు చెల్లిస్తున్నామని,

# సింగరేణి మండలంలో 15 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన

కారేపల్లి, జూన్ 4, ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు అన్నారు. గురువారం సింగరేణి మండలం గుట్టకిందగుంపు గ్రామంలో గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో రూ. 9.85కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 15 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి వైరా ఎమ్మెల్యే ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ లు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందజేస్తూ ప్రజామన్నలను చూరగొంటుందన్నారు. అవినీతి లేకుండా ప్రజల సంక్షేమాన్ని అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వంను విమర్శిస్తే పలుచనైపోతారన్నారు.రాష్ట్రంలో రైతులు ధాన్యం నిల్వ చేసేందుకు గోడౌన్ లు దోహాదం చేస్తాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 5 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ లకు అదనంగా మరో 10 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.10 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ ల నిర్మాణాలు రాష్ట్ర వ్యాప్తంగా పురోగతిలో ఉన్నాయని, రెండేళ్లలో పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఆహార ఉత్పత్తుల నిల్వకు 15 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ లను అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం రైతు గోడౌన్ ల నిర్మాణం పట్ల శ్రద్ధ చూప లేదన్నారు. అంతకుముందు గుట్టకిందగుంపు గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ ఉండం రాఘవులు తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా పోలంపల్లి కోటిలింగాల వాగుపై వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన



చేశారు. లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తాహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఇంచార్జి ఎంపీడీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, పర్స ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్, సర్పంచ్ లు మేదరి వీరప్రతాఫ్, దారావత్ హేమలత, బానోత్ హీరా లాల్, గుగులోత్ వరలక్ష్మి, దండు ప్రవీణ్, మాజీ ఎంపీపీ లు పగడాల మంజుల, బానోతు దేవ్లా నాయక్, నాయకులు అడ్డగోడ ఐలయ్య, యాకుబ్ అలి, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని

# కాపాడుకుందాం

భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి కోసం కూడా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు.భవిష్యత్ తరాలు మెరుగైన జీవనం సాగించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఒకేరోజు కుంభవృష్టి తరహా వర్షాలు కురిసి వరదలు సంభవిస్తున్నాయని, అడవుల నరికివేత కారణంగా కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. కోతుల సమస్యకు తక్షణ పరిష్కారం లేదని, గ్రామస్థులు తమ జీవన విధానంలో మార్పులు చేసుకుంటేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాకు సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురుగు కాల్వల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.వరదల సమయంలో ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి లోతట్టు ప్రాంతాల నుంచి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలి పోవడం, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్లు కూలిపోవడం వంటి ఘటనలతో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. రహదారులు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు.

పాతబడిన ఇళ్లలో నివసించే వారు భారీ వర్షాల సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లేదా ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వరదల సమయంలో అనవసరంగా బయటకు వెళ్లవద్దని, విపత్కర పరిస్థితుల్లో హీరో అవ్వాలని ప్రయత్నించవద్దని హితవు పలికారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా ఓట్లు తొలగిపోతాయనే ప్రచారం పూర్తిగా అపోహ మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం పలుమార్లు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారని,

ఓటరు జాబితా శుద్ధీకరణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు మాత్రమే తొలగిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోరని భరోసా కల్పించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి మిగిలిన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను నమోదు చేసి ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని సూచించారు.జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని తెలిపారు.డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

## వర్షాకాలంలో కరెంటు సమస్యలు లేకుండా చూడాలి

రాగమయి దయానంద్ అన్నారు. గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో నియోజకవర్గ మొత్తం అధికారితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని గృహజ్యోతి కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు అనే విషయాన్ని తెలుసుకున్నారు.

రానున్న వర్షాకాలం సందర్భంగా, గ్రామాల్లో పట్టణాల్లో కరెంటు ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,స్థానికంగా గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలకు ప్రతి అధికారి అందుబాటులో ఉండాలని, పంట పొలాల్లో,రైతుల ట్రాన్సఫార్మర్ల విషయం లో మోటర్లు కరెంటు వైర్లు వంటి వాటిపై అధికారులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, తెలిపారు. గ్రామాల్లో అక్కడక్కడ ఉన్న కరెంటు సమస్యను పూర్తి వివరంగా అడిగి, సత్వర పరిష్కారం చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ, డి ఈ, ఏ డి ఏ లు,ఏఈలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా గ్రామసభ



**చింతకాని జూన్ 04 ప్రజాజ్యోతి :**
వందనం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.తహసిల్దార్ బాబ్జి ప్రసాద్,చింతకాని ఎస్ఐ వీరేందర్ హాజరయ్యారు అనంతరం సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు మాట్లాడుతూ.గ్రామంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను.. తమ దృష్టికి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.అందరి సహకారంతోటే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని,ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సమన్యాయం అందుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. స్పెషలాఫీసర్ సురేష్, ఇరిగేషన్ ఏఈ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఆర్ ఐ శ్రీనివాస్,గ్రామ సెక్రటరీ అయినాల శ్రీనివాస్, పొన్నం శంకర్ రావు ,మిట్టపల్లి కొండలరావు, షేక్ ఉద్దాడ్ ,గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సార్ నగర్ కి చెందిన షేక్ బాబా షబురుద్దీన్ వడదెబ్బతో అస్వస్థతకు గురై గురువారం మృతి చెందారు. షేక్ బాబా షబీరుద్దీన్ మృతదేహాన్ని వెంకటగిరి 13 డివిజన్ కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు గోగుల శ్రీనివాసరావు నివాళు లర్పించారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు,ఓ కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జాఫర్ రషీద్ నజురుద్దీన్ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని రాక



**బోనకల్, జూన్ 4 (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) బ్రాహ్మణపల్లి, కలకోట ఎంపిటీసీ పరిధిలోని గ్రామాల జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం రానున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి సదరు ఎంపిటీసీ పరిధిలోని గ్రామాల పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ, సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జక్కుల రామారావులు తదితరులు పాల్గొనున్నట్లు తెలిపారు.

# ఖమ్మం నగరాన్ని వరదల నుంచి కాపాడేందుకు ప్రత్యేక చర్యలు

ప్రజలకు నష్టం లేకుండా తక్షణ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్‌లోగా ఈ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముందు జాగ్రత్త చర్యగా ఖమ్మం నగరానికి రెండు వైపులా వరద నీరు ప్రవేశించకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ పనుల ఆలస్యంపై ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు.గతంలో మున్నేరు పరిధిలో జరిగిన విధ్వంసం మళ్లీ జరగకుండా ప్రజలను కాపాడుకోవడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఓట్ల తొలగింపు నిష్పక్షపాతంగా జరగాలి

### పార్టీల నుంచి బిఎల్ఏలను భాగస్వామ్యం చేయాలి
### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం రాజేశ్వరి

**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :**
ఎస్. ఐ. ఆర్. కార్యక్రమంలో ఓట్ల తొలగింపు నిష్పక్షపాతం గా జరగాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం. రాజేశ్వరి సూచించారు. నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలోజరిగినా ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. రాజేశ్వరపురం లో జరిగిన సభలో ఆమె మాట్లాడారు.. పాలేరు నియోజకవర్గంలో 291 బూతుల లో అన్ని పార్టీల నుంచి బూత్ లెవెల్ ఏజెంట్లను పాల్గొనాలని సూచించారు. ఓట్ల తొలగింపు ఎలాంటి స్వార్థాలు లేకుండా నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు. మరణాలు, పర్మనెంట్ షిఫ్టింగ్ అయిన వారి ఓట్లను తొలగించాలని ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికి వచ్చి బీఎల్ఓ లను సహకరించాలని కోరారు. ఓట్ల



చేర్పులు మార్పుల్లో అభ్యంతరాలను తెలియజేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తాసిల్దార్ పీ రాంప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు,ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్, సర్పంచ్ దండా రంగయ్య, ఉపసర్పంచ్ రాసాల నవీన్, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన స్థలంలో చెత్త డంపింగ్ కి ప్రయత్నం

### అడ్డుకున్న 16వ వార్డు కౌన్సిలర్ బలరామయ్య
### పల్లిపాడు నుండి దిద్దుపూడి వైపు వెళ్లే రహదారి పక్కనే
### దుర్వాసన ఎదజల్లే వ్యర్థాలు



**వైరా జూన్ 4 ప్రజా జ్యోతి**
వైరా మున్సిపల్ పరిధిలోని 16 వార్డులో కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన పల్లె దవాఖాన నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. పక్కనే ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, వినియోగంలో లేక నిరుపయోగంగా ఉన్నాయి. ఇటీవల సుమారు 80 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నారు. అంతకుముందు పక్కనే స్మశాన వాటిక నిర్మించారు. పల్లె దవాఖానికి ఎదురుగా ప్రభుత్వ పాఠశాల ఉన్నది. దాదాపు రెండు కోట్లకు పైగా ప్రజాధనంతో ప్రభుత్వ కట్టడాలు నిర్మించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వైద్య సౌకర్యాల కోసం ప్రతి గ్రామంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పల్లె వైద్య దవాఖానాలను వేలాది కోట్లు ప్రజాదానాన్ని ఖర్చుపెట్టి నిర్మించారు. పల్లిపాడు లో నిర్మించిన పల్లెదవక్కన పూర్తయి ఆరేళు గడిచిన ఇప్పటికీ ప్రారంభానికి చుకోకపోవటం సోషనీయం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడిచిపోయినప్పటికీ దవాఖాన ప్రారంభించాలన్న ఆలోచన ప్రజాప్రతినిధుల్లో రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. 16వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన బలరామయ్య రోడ్డుకి లోతట్టులో ఉన్న దవాఖాన ఆవరణంలో మరవపోసి హైట్ లేపాలని మున్సిపల్ కమిషనర్ గురు లింగానికి దరఖాస్తు ఇచ్చారు. ఆయన బదిలీపై వెళ్లిపోయారు.



పాలకవర్గంలో సమస్య వివరించినప్పటికీ పరిష్కారం కాలేదని బలరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గురువారం 17వ వార్డు కౌన్సిలర్ భర్త ఏడుకొండలు తన వార్డులో ఎత్తిన మురుగు చెత్త ట్రాక్టర్ లో తీసుకొచ్చి పల్లెదవక్కన ముందున్న ఖాళీ స్థలంలో డంపింగ్ చేశాడని చెప్పారు. అడ్డుకున్నప్పటికీ, లెక్కచేయకుండా ఇక్కడ చెత్త డంపు చేయమని కమిషనర్, చైర్మన్ చెప్పారని, ఏడుకొండలు చెప్పినట్టుగా, బలరామయ్య మీడియాకు వివరించారు తక్షణమే ఇక్కడ డంపింగ్ చేయాలన్న నిర్ణయాన్ని మానుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. పల్లె దవాఖానాన్ని ఆధునికరించి త్వరలో ప్రారంభించాలని, ప్రజలకు వైద్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సమస్య పరిష్కారం కాకుంటే ఈ విషయంపై త్వరలో కలెక్టర్ ని కలుస్తానని అన్నారు. విషయం తెలుసుకున్న ప్రజా జ్యోతి మున్సిపల్ కమిషనర్ మేడూరి రామచంద్ర రావుని వివరణ అడగ్గా డంపింగ్ విషయం తన దృష్టికి రాలేదన్నారు. కౌన్సిలర్ తో పాటు మాజీ సర్పంచ్ బక్క సైదులు, మేడ రోశయ్య, తోటపల్లి శ్రీనివాసరావు, దాసరి వెంకట్, కేసరి మాధవరెడ్డి, మాచర్ల రోశయ్య తదితరులు ఉన్నారు



# పగిడేరు వాగుపై లో లెవెల్ వంతెన త్వరగా పూర్తి చేయాలి

### - స్థానిక రైతుల డిమాండ్

**వైరా జూన్ 4 ప్రజా జ్యోతి**
కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలోని పగిడేరు వాగుపై నిర్మిస్తున్న లో లెవెల్ వంతెన పనులు మూడు నెలలుగా నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చేది వర్షాకాలం కావడంతో రైతులకు ఏడాది కూడా కష్టాలు తప్పేట్టు లేవు, సమర్ కాలంలోనే లో వంతెన పూర్తి కావాల్సి ఉండగా, వంతెన గుత్తేదారు కొనిజర్ల మాజీ ప్రజా ప్రతినిధి కాంగ్రెస్ నాయకుడు మధ్య వైరుధ్యం వల్ల ఈ వంతెన నిర్మాణం ఆలస్యమైందని రైతులు వాపోతున్నారు. వంతెనకు సంబంధించిన దిగువ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, అయితే కొందరి అభ్యంతరాల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని రైతులు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని రైతులు చెప్పారు. పొలాలకు పోవడానికి ఈ వంతెన మార్గంపైనే ఆధారపడుతున్నారని



పేర్కొన్నారు. వెంటనే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగించాలని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతుల కనకయ్య, బండి నరసయ్య, జోగు ముత్తయ్య, మల్లయ్య, రాంబాబు, వెంకటనారాయణ తదితర రైతులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేను కోరారు.

## వైరా మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు



**వైరా జూన్ 4 ప్రజా జ్యోతి**
వైరా మున్సిపాలిటీ పరిధిలో 6,9 వార్డుల సంయుక్త వార్డు సభ గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వారి యొక్క సమస్యలను, వినతులను ప్రజా ప్రతినిధుల సమక్షంలో అధికారులకు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు, కొత్తగా ఇండ్లు మంజూరి అర్జీలు అధికంగా వచ్చినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ మేడూరి రామచంద్రరావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మేనేజర్ సుధీర్ తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికల సమ్మె విరమణ



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :**
తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ దీపికలు చేపట్టిన సమ్మె గురువారం విరమించారు. రూ 26 వేల వేతనం ఇవ్వాలని, సెర్ఫ్ ఉద్యోగులు గా గుర్తించాలని తదితర డిమాండ్లతో గత 15 రోజులుగా నేలకొండపల్లి మండల కేంద్రంలో సమ్మె చేపట్టారు. యూనియన్ నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తామని పేర్కొనడంతో సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. గురువారం దీక్షా శిబిరం వద్దకు ఐకెపి ఎపిఎం కే సురేంద్రబాబు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి సంఘీభావం తెలిపి నిమ్మరసం అందించి సమ్మె ను విరిమింప చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజపుత్ర పార్వతి భాయ్ మాట్లాడుతూ... తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీలు గడువులోపు ఇవ్వకుంటే తిరిగి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
వేసవి ఎండల తీవ్రత కారణముగా ఖమ్మం నగర ప్రజలకు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ భవనం నందు మజ్జిగ పంపిణీ చేసిన చాంబర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ ప్రధాన కార్యదర్శి, మిర్చి శాఖ అధ్యక్షులు మెంతుల శ్రీశైలం,సెంట్రల్ ఈసీ సభ్యులు రాయపూడి రవికుమార్,వంగవీటి హరీష్,దిగుమతి శాఖ అధ్యక్ష కార్యదర్శులు వడ్డే వెంకటేశ్వర్లు ,డిస్ట్రిబ్యూటర్ శాఖ అధ్యక్షులు బిక్కు మల్ల ప్రసన్నకుమార్, జనరల్ కార్యవర్గ సభ్యులు జంగిలి రమణ, మల్లెల అప్పారావు,పాలవరపు శ్రీనివాస్ రావు, సభ్యులు పల్లా లింగయ్య,పసుమర్తి సాంబశివరావు,బాలు వీరా రావు ,మాటే రాకేష్ కుమార్,ఇనుగుర్తి నాగరాజు పాల్గొన్నారు.



# చోరీ కేసు ఛేదించిన ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులను అభినందించిన వరంగల్, ఖమ్మం పోలీసు కమిషనర్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కే యూ సి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం. 669/2025, 670/2025 మరియు 14/2026 (సెక్షన్ 331(3), 305(ఖ) దీచీూ కింద) కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు ఇతర రాష్ట్ర నేరస్థులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బందిని, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఇటీవల వరంగల్ జిల్లా కే యు సి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులు చోరీ సొత్తుతో ఖమ్మం మీదుగా వెళ్లే రైల్లో పారిపోతున్నట్లు సీసీ టీవీ పుటేజ్ ఆధారంగా గుర్తించిన వరంగల్ జిల్లా పోలీసులు వెంటనే ఖమ్మం జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ఖమ్మం జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బంది ప్రయాణికుల్లాగా ఖమ్మంలో రైలు ఎక్కి ప్రతి రైలు భోగిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైలు మధిరకు వచ్చే సరికి పశ్చిమ బెంగాల్ కు చెందిన ఎస్.కె . ఫిరోజ్,ఎస్.కె .ఎమిన్,ఎస్.కె .సుఖ్ చంద్ అనే ముగ్గురు నిందుతులను గుర్తించి చాకచక్యంగా పట్టుకొని వరంగల్ జిల్లా పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీసులు తక్షణమే స్పందించి అందించిన అమూల్యమైన సహకారానికి వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అందించిన ప్రశంస పత్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా సిబ్బందికి గురువారం అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,సిసిఎస్ ఏసీపీ సర్వర్ పాల్గొన్నారు.

# సుతారుల మధ్య పని పంచాయతీ

## పోలీస్ స్టేషన్ వద్ద సుతార్లు నిరసన



**నేలకొండపల్లి, జనవరి 4 ప్రజా జ్యోతి :**

సుతారి మేస్త్రిల మధ్య పని చేసే విషయంలో రెండు వర్గాల మధ్య పంచాయతీ తీవ్రంగా నడిచింది చిలికి చిలికి గాలివానగా మారి పోలీస్ స్టేషన్ పంచాయతీ చేరింది.పోలీసులు సుతార్లపట్ల అనుచితంగా వ్యవహరించడంతో స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో వివాదం జరిగింది. ఈ నెల ఒకటో తేదీన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సుతార్ మేస్త్రిలు నేలకొండపల్లి మండలంలోని చెన్నారంలో ఒకటో తేదీన పనిచేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక సుతారి మేస్త్రిలు ఘటన స్థలానికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా పని చేయవద్దని కోదాడ సతార్ని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వివాదం నడిచింది. అరుపులు, కేకలు తోపులాట మధ్య కోదాడ మేస్త్రి లకు చెందిన సామాన్లను స్థానికులు తీసుకెళ్లారు.ఈ క్రమంలో చెన్నారం కు చెందిన ఇంటి యజమాని మురళి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై యూనియన్ నాయకులు అంతా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్లో కోదాడ సుతారులకు, యజమానికి అనుకూలంగా వ్యవహరిస్తూ స్థానిక సతారీ మేస్త్రుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారని పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నాకు దిగారు. పోలీసులుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్థానిక సుతారు మేస్త్రి లు హెచ్చరించారు. ఇదిలా ఉండగా స్థానిక సతార్ మేస్త్రి విజయ్ కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్లో మురళి పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీస్ స్టేషన్లో ఇరువురు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు.

# గ్రామ పంచాయితీ అభివృద్ధికి గ్రామసభ... పాలకవర్గం





**సత్తుపల్లి జూన్04(ప్రజా జ్యోతి)**

కొత్తూరు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసమే,గ్రామ సభను ఏర్పాటు చేసినామని పాలకవర్గ సభ్యులు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామపంచా యతీలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు హాజరైనారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీ మాట్లాడుతూ ఓటర్ నమోదు కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ సహకరించాలని, రైతులు భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఎలక్ట్రికల్ ఏఈ శరత్ మాట్లాడుతూ ఇంటి మీద ఉన్న కరెంటు వైర్లను తొందర్లోనే ప్రభుత్వానికి నివేదిక పంపించి పరిష్కరిస్తామని, మిడ్ పోల్స్ ఏర్పాటు చేస్తామని, రాబోయే వర్షాకాల దృశ్య విద్యుత్ స్తంభాలకు షాక్ వచ్చే ప్రమాదం ఉంటుంది కాబట్టి,జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. హౌసింగ్ ఏఈ పవన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి ఇప్పటివరకు 67 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశామని, లబ్ధిదారులకు ఫైనల్ బిల్లు కూడా అందజేసి,మళ్ళీ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉందని, అర్హులందరికీ అందిస్తామని, అభివృద్ధికి మా సహాయ సహకారాలు అందించామన్నారు. ఐకెపి కి నూతన బిల్డింగ్ మంజూరు అవటం, శంకుస్థాపన చేయటం అభినందనీయమని, రాబోయే వర్షాకాల దృష్ట్యా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి కొనసాగిస్తామని, డ్రైనేజీలు , పంచాయతీలో బ్లీచింగ్ చల్లించటం, దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సమిష్టిగా కృషిచేసి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జోష్ణ ,సెక్రెటరీ పద్మ,పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఎస్సెస్సి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**

**పరీక్షార్థులు ఉదయం 9.35 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జూన్ 2026 ఎస్సెస్సి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి 11 వరకు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్ఎస్‌సీ కాలనీ,ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కా బజార్, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతి నగర్, ఖమ్మంలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1,037 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక పరీక్షా జోన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, మూడు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు వెల్లడించారు.పరీక్షార్థులు పరీక్ష ప్రారంభానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని,ఉదయం 9.35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు,ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు,పుస్తకాలు,నోట్స్, ఇతర అనధికారిక వస్తువులను అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులు క్రమశిక్షణ పాటించి పర్యవేక్షకుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు.ఓఎంఆర్ జవాబు పత్రంపై అభ్యర్థులు తమ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, ఫోటో కలిగిన హాల్ టికెట్‌ను వెంట తీసుకురావాలని సూచించారు.పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆ ప్రకటనలో తెలిపారు.

# బస్టాండ్ నుంచి సందర్శించిన ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి

**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :**

నేలకొండపల్లి మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టిసి ఎండి నాగిరెడ్డి పరిశీలించారు. కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మార్గమధ్యలోని నేలకొండపల్లి బస్టాండ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. నిరుపయోగంగా ఉండటానికి గల కారణాలను ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సు ని ఎక్కడ ఎక్కుతున్నారు. బస్టాండ్ వల్ల ప్రజలకు ఉపయోగాలు ఏమిటి ? దాని వినియోగంలో తీసుకురావడానికి ఏం చేయాలి.. అనే వివరాలను ఆర్టీసీ అధికారులు అడిగి ఆరా తీశారు. అక్కడే ఉన్న ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ ను వినియోగంలోకి తీసుకురావాలని ఎండిని కోరారు.త్వరలోనే ఆర్టీసీని పునరుద్ధరణ చేసే కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్టీసీ మేనేజర్ సరి రామ్, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వందేళ్ల అపూర్వ పోరాట గాథ సిపిఐది

- రాయన్నపేటలో ముమ్మరంగా సిపిఐ సభ్యత కార్యక్రమం
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

బోనకల్, జూన్ 4 (ప్రజా జ్యోతి):
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 ఏళ్ల ప్రయాణం ఒక అపూర్వ పోరాట గాథ అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండలం లోని రాయన్నపేట లో సిపిఐ సభ్యత్వ కార్యక్రమం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరశీ గా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... 1925లో ప్రజా సమస్యలను అజెండాగా పెట్టుకుని ఏర్పడిన సీపీఐ,కూలీలు,రైతులు,విద్యార్థులు,మహిళలు,అట్టడుగు వర్గాల హక్కుల కోసం దేశవ్యాప్తంగా భూస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా, కార్మికుల కనీస వేతనాల కోసం, రైతుల రుణమాఫీల కోసం, మహిళల స్వేచ్ఛ--భద్రత కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం సిపిఐ నడిపిన పోరాటాలు భారత రాజ్యాంగ విలువలను బలపరిచాయన్నారు. సమానత్వం, సెక్యులరిజం, ప్రజాస్వామ్య రక్షణ, ఈ విలువలను కాపాడేందుకు పార్టీ ఎన్నో దశాబ్దాలుగా రాజ్యాంగవ్యాప్త దాడులను ప్రతిఘటిస్తూ ముందడుగు వేసిందన్నారు. దేశ రాజకీయాలు ప్రమాదకర మలుపులోకి వెళ్తున్నాయనీ, కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ విలువలు -- సెక్యులరిజం, సామాజిక న్యాయం, సమానత్వం ,సవాళ్లకు లోనవుతున్నాయనీ అన్నారు. సిపిఐ ప్రజాస్వామ్యం రక్షణలో కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రతి వార్డు, బస్తీ, ప్రతి కుటుంబంలో పార్టీని మరింత



బలపరచడం మనందరి బాధ్యత అని, అన్యాయాలు, అవినీతి, హింస, సామాజిక ద్వేషం,ఇవన్నిటికి వ్యతిరేకంగా ప్రజాపక్ష పోరాటాలు మరింత బలపడాలన్నారు. దళితుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం అభ్యున్నతి అమరజీవి తూము ప్రకాషరావు తన సర్వస్వాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తూ నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ సీనియర్ నాయకులు వల్లబోయిన జానయ్య, శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, నాయకులు బొమ్మనేని కొండలరావు, మహిళా నాయకురాలు మరిదు ఈశ్వరమ్మ, సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాలు ఓపెనింగ్ చేసిన పాతర్లపాడు గ్రామ ఉప సర్పంచ్

చింతకాని జూన్ 04 ప్రజాజ్యోతి :
మండల పరిధిలో పాతర్లపాడు గ్రామంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యాసంవత్సరము సంబంధించిన కొత్త అడ్మిషన్ల కరపత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో పాతర్లపాడు గ్రామ ఉప సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ మాట్లాడుతూ..తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో ఒత్తిడి లేని విద్యను ఉచితంగా అందించుటకు. ఎంపీసీ, బైపీసీ, సి ఈ సి, హెచ్ఈ సి, ఏల్ ఎం ఒడి టీ, ఏ సి పి ఒఎం మొదలకు ఈ కోర్సులు ఉన్నవి. నాగులవంచ జూనియర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తును వారి కలలను సాకారం చేయటమే లక్ష్యముగా భావించి పనిచేస్తున్న ప్రిన్సిపల్ శ్రీ పి.నవీన్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థులు నాగులవంచ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లో చేరి పాతర్లపాడు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మరియు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



పి.నవీన్ బాబుఅధ్యాపకులు కృష్ణార్జునరావు,ఆరోగ్య వర ప్రసాద్,శ్రీ.అల్లు విజయ్, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, రాంబాబు,ఆయూబ్, నాగేశ్వరరావు,గ్రామస్తులు, యువతీ యువకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోరుకోండి గ్రామంలో సీపీఎల్ తొలి సీజన్ ఘనంగా ముగింపు

కల్లూరు, జూన్ 04 : ప్రజా జ్యోతి
మన చిన్నకోరుకోండి గ్రామంలో నిర్వహించిన సీపీఎల్ తొలి సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో బీఎన్ఆర్ యూత్ జట్టు విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. విజేత జట్టుకు మన గ్రామ సర్పంచ్ గీతా నారప రెడ్డి రూ.30,000 నగదు బహుమతిని అందజేశారు. రెండవ బహుమతి కలకోడం జట్టుకు దక్కగా, తోట కనకరావు రూ.25,000 నగదు బహుమతిని అందజేశారు. మూడవ బహుమతి నెమలి జట్టు గెలుచుకోగా, గుజ్జా చిన్నపుల్లాదాస్ రూ.20,000 నగదు బహుమతిని అందజేశారు. నాలుగవ బహుమతి చిన్నకోరుకోండి బీఎన్ఆర్ యూత్ జట్టుకు దక్కగా, నాగరాజు రూ.15,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డి సుబ్బారావు గారు, గ్రామ పెద్దలు తలపురెడ్డి ఈశ్వరరెడ్డి, కుమ్మర్ రామారావు, కమ్మంపాటి రామారావు, రెడ్డి వెంకటేశ్వరరావు గారు, రెడ్డి కృష్ణ రావు కనకం శివ గారు కనపర్తి హరీష్ చెన్న సీతారామ్ ప్రసాద్ తదితరులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువత క్రీడాస్ఫూర్తితో పోటీపడి టోర్నమెంట్‌ను విజయవంతం చేసినందుకు నిర్వాహకులు, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు.



## ఈ నెల 6న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం నేషనల్ మార్ట్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 6న శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హ్యూమన్ రిసోర్స్ (మేల్) ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ ఆర్ అర్హత గలవారు,క్యాషియర్,సిఎస్ఎ, సిఎస్ఆర్ ఉద్యోగాలకు పురుష, మహిళా అభ్యర్థులు ఎస్సెస్సి ఉత్తీర్ణత అర్హత కలిగి ఉండాలని, 27 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని తెలిపారు.మొత్తం 40 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్.ఆర్. సెల్ నెంబర్ 7337444265 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ,పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు,తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు.శిక్షణ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు.2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు.ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు.మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్‌వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాసంస్థల అవసరాల కొనుగోలుకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం

టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి సునీత

జూన్ 17 వరకు టెండర్ల స్వీకరణ, జూన్ 18న జిల్లా కొనుగోల కమిటీ సమక్షంలో టెండర్ల ఓపెన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

2026-27 విద్యా సంవత్సరానికి గాను ఖమ్మం జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సమాఖ్య (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ) ఆధ్వర్యంలోని 13 గురుకుల పాఠశాలలు, ఒక మహిళా డిగ్రీ కళాశాలలో అవసరమయ్యే కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్, కేటరింగ్ సేవలు, స్టేషనరీ సామగ్రి, ల్యాబ్ మెటీరియల్ కొనుగోలు నిమిత్తం అధీకృత డీలర్లు,సరఫరాదారులు, ఆసక్తి గల వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సత్తుపల్లి,తిరుమలాయపాలెం, ముదిగొండ బాలుర గురుకుల పాఠశాలలు,వైరా,కల్లూరు,అడవిమల్లెల, టేకులపల్లి, అంబేద్కర్ జూనియర్ కళాశాల,నేలకొండపల్లి,ఎర్రుపాలెం,మధిర,కూసుమంచి, దానవాయిగూడెం బాలికల గురుకుల పాఠశాలలు,ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాల అవసరాల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.కూరగాయలకు రూ.60,000, కేటరింగ్ సేవలకు రూ.1,00,000, పండ్ల సరఫరాకు రూ.70,000, స్కిన్‌లెస్ చికెన్,మటన్ సరఫరాకు రూ.70,000, స్టేషనరీ సామగ్రికి రూ.1,00,000, ల్యాబ్ మెటీరియల్‌కు రూ.40,000 ధరావత్ నిర్ణయించినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు ధరావత్ మొత్తంలో 40 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు.ఆసక్తి గల వారు రూ.1,000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను ప్రిన్సిపాల్,టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలికలు), టేకులపల్లి, ఖమ్మం పేరిట ఎస్‌బీఐ బ్యాంకులో చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు. టెండర్ ఫారాలు జూన్ 6 నుండి జూన్ 16 వరకు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.పూర్తి చేసిన సీల్డ్ టెండర్లను జూన్ 17 సాయంత్రం 4.00 గంటలలోపు టెండర్ బాక్సుల్లో వేయాలని,గడువు అనంతరం టెండర్లు స్వీకరించబడవని స్పష్టం చేశారు. అందిన టెండర్లను జూన్ 18 ఉదయం 10.30 గంటలకు ఖమ్మంలోని నూతన ఐడీఓసీ భవనంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో తెరవనున్నట్లు తెలిపారు.టెండర్లకు సంబంధించిన తేదీలు,విధివిధానాలు, షరతులలో మార్పులు చేయడం, రద్దు చేయడం లేదా వాయిదా వేయడం వంటి అంశాల్లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని తెలిపారు.టెండర్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా సమన్వయ అధికారి ఎం.సునీత సూచించారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో పరిష్కారానికి చర్యలు**

**అటవీ - రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు**

**సత్తుపల్లి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తు అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**సత్తుపల్లి జూన్04(ప్రజా జ్యోతి )**

ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలపై గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా సూక్ష్మంగా పరిశీలించి, నిబంధనల పరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా జవాబుదారీతనంతో వ్యవహరించా లని సూచించారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ-సర్వే ప్రక్రియ ద్వారా శాశ్వత పరిష్కారం పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

అటవీ--రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరిష్కారానికి అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును తక్షణమే క్లియర్ చేయాలని, పరిష్కారం సాధ్యం కాని ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన కారణాన్ని అర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సాదా బైనామా, భూభారతి తదితర భూ సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసు ఆధారిత పరిష్కార విధానాన్ని అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు.అంతేకాకుండా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, శాఖల వారీగా సమన్వయంతో యుద్ధప్రాతిపదికన వారిస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.అంతకుముందు వేంసూరు మండలంలోని అమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ సర్వే ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి రాజేందర్, సత్తుపల్లి తహసీల్దారు లక్ష్మీ, వేంసూరు తహసీల్దారు మాణిక్యరావు, సర్వేయర్లు నాగరాజు, మురళీ, నాగు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ కేసులో మరో నిందితుడు అరెస్ట్

**సత్తుపల్లి జూన్04(ప్రజా జ్యోతి )**

సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన సైబరు నేరములో మరో నిందితుడు నల్లనాగుల. శ్వేతన్ , ఖమ్మం అను వ్యక్తిని, కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్ వారి పర్యవేక్షణ లో గురువారం తుమ్మలపల్లి శ్రీహరి, ఇన్స్పెక్టర్ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం తరలించినారు. ఇతను 2023 లో కేథలిక్ సిరియన్ బ్యాంక్ చంద్రుగొండ లో శ్వేతన్ ఎంటర్ ప్రైజెస్ అనే కరెంట్ ఎకౌంట్ ఓపెన్ చేసినాడు. ఇట్టి కేసులో ఫిబ్రవరి 23,2026 నాడు అరెస్ట్ కాబడిన అడపా రామ వెంకట చరణ్ ముష్టిబండ ప్రస్తుతం హైదరాబాదు, అనునతను ఒప్పుకున్న ప్రకారం, అతని స్నేహితులు ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ అనువారు హైదరాబాదు లో ఒక కంపెనీ పెట్టి దాని ద్వారా విదేశాలలోని కొద్ది మంది వ్యక్తులతో సంబంధాల ఏర్పాటు చేసుకొని, కాల్ సెంటర్ లను నడుపుతూ, వాటి ద్వారా మన దేశంలోని పౌరులకు ఫోన్లు చేస్తూ, అధిక లాభాలు ఆశ చూపి స్టాక్ మార్కెట్ల యందు ట్రేడింగ్, క్రిప్టో ట్రేడింగ్, గేమింగ్, బెట్టింగ్లు, ఓటీపీ ఫ్రాడులు, రూపే ట్రాన్సాక్షన్స్, మ్యాట్రిమోనీ పేర్లతో ఫోన్లు చేసి, అధిక లాభాల ఆశ చూపి ఎవరైనా వారి మాటలకు, ఆకర్షితుడైతే అతనిని వారు నిర్వహించే టెలిగ్రామ్ గ్రూపులకు యాడ్ చేస్తూ, అతనికి వివిధ రకాలైన లింకులు మరియు క్యూఆర్



కోడ్ లు పంపి,వారి బ్యాంక్ అకౌంట్ లో నుండి మోసపూరిత మార్గాల ద్వారా వారి డబ్బులను మొత్తం కాజేసేవారు. అందుకుగాను వారికి పలు బ్యాంక్ కరెంట్ అకౌంట్ లు అవసరం వుండి,చాలా మందితో మూల్ ఎకౌంట్స్ తీసుకొని వారి ద్వారా లావా దేవీలు నడిపేవారు.

ఇట్టి సైబర్ కేసులో మొత్తం (28) మంది ముద్దాయి లలో ఇప్పటి వరకు (27) మందిని అరెస్ట్ చేసి రిమాండు కు పంపటం జరిగిందని, ప్రస్తుతం కేసు పరిశోధనలో ఉన్నదని సీఐ తెలిపారు.

# పోలీసుల అదుపులో ఆంధ్ర అక్రమ ఇసుక ట్రాక్టర్లు




**బోనకల్, జూన్ 4 (ప్రజా జ్యోతి):**

ఆంధ్ర నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి బుధవారం అర్ధరాత్రి ప్రవేశించిన ఆంధ్ర ఇసుక అక్రమ ట్రాక్టర్లు బోనకల్ పోలీస్ అదుపులో ఉన్నట్టు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్లోని వత్సవాయి మండలానికి చెందిన పలువురు అక్రమంగా ఆంధ్రా నుంచి తెలంగాణ ప్రాంతంలోకి ఇసుక రవాణా చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం రాత్రి కూడా రెండు ఇసుక అక్రమ ట్రాక్టర్లు తెలంగాణ రాష్ట్రంలోకి రాగానే మధిర పోలీసులు పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఆంధ్ర ప్రాంతం నుంచి బోనకల్ మీదుగా ఆళ్లపాడు వెళుతుండగా అదే సమయంలో ఆళ్లపాడు నుండి బోనకల్ వైపు వస్తున్న మధిర పోలీసులకు అటువైపుగా అక్రమ ఇసుక ట్రాక్టర్లు ఎదురు పడినట్లు తెలిసింది. దీంతో ఆ రెండు ఇసుక ట్రాక్టర్లను మధిర పోలీసులు పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం ఆ రెండు ఇసుక ట్రాక్టర్లు బోనకల్ పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. ఈ ఆంధ్ర ఇసుక అక్రమ ట్రాక్టర్ల పై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

**కారేపల్లి, జూన్ 4, ప్రజా జ్యోతి :**

సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య రంగారావు - సోని ల కుమారుడు వివాహ రిసెప్షన్ ఫంక్షన్ గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులు ఈశ్వర్, సాయి ధనశ్రీ లను ఆశీర్వదించారు. అనంతరం గాదేపాడు మాజీ ఎంపీటీసీ భూక్య జామ్లా సోని లను ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ జడ్పీటీసీలు వాంకుడొత్ జగన్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, నాయకులు అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, పత్తి బాబు, బాణోత్ కోటి, వాంకుడొత్ సతీష్, లంబాడి సంఘం మహిళ నాయకురాలు సుశీల బాయి తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి మున్సిపాలిటీని నెం.. 1గా తీర్చిదిద్దుతా...

**పట్టణ అభివృద్ధికే గ్రామసభలు...**

**పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తా**

**అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తాను**

**మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్,**

**సత్తుపల్లి జూన్04(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలు భాగంగా,ముగింపు సందర్భంగా గురువారం నుండి జూన్ 04 నుండి 10వ తారీకు వరకు గ్రామసభలను ఏర్పాటు చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 5,16, 18,21,22 వార్డులలో గ్రామసభలు మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వార్డ్ కౌన్సిలర్లు షేక్ హకీం భాషా, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పరసా మానస, మందపాటి ప్రభాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి దిశగా పట్టణాన్ని తీర్చిదిద్దుతానని, అందరికీ మిషన్ భగీరథ గోదావరి నీటిని అందిస్తానని, డ్రైనేజీ క్లీనింగ్ పై ప్రత్యేకంగా డ్రైవ్ చేస్తానని, పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తానని, వీధి దీపాల నిర్వహణ,వన మహోత్సవం, పర్యావరణాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకొని,సత్తుపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ స్థానంలో తీసుకెళ్లటానికి కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలో ఎంతో అభివృద్ధి చేస్తున్నామని,డ్రైనేజీ వ్యవస్థ బాగు చేస్తున్నామని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా కచ్చితంగా పరిష్కరించి, ప్రజలకు చేయూతగా ఉండేందుకు మున్సిపల్ పాలకవర్గం సిద్ధంగా ఉందని అన్నారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలతో కూడిన దరఖాస్తులను తీసుకున్నారు. తొందర్లోనే పరిష్కరించి, పరిష్కార మార్గం చూపుతామని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ,వార్డు ప్రజలు ఉన్నారు.

